

ఘనంగా వనదుర్గ అమ్మవారి మహా శివరాత్రి జాతర నిర్వహించాలి

# సిద్దిపేట సంగారెడ్డి మెదక్



గురువారం 5-2-2026 | పేజీలు : 10

# మిషన్ భగీరథ లో 65 కోట్లు పందికొక్కుల్లా మింగేసారు





2లో

## హరీష్ రావు ఇక నీ ఆటలు చెల్లవు

## చేయిగుర్తు పై ఓటేసి నరేష్ గౌడ్, దొంతి లక్ష్మి లను గెలిపించాలి

## ప్రచారం లో మంత్రి వివేక్, హన్మంత్ రావు పిలుపు

గత బి ఆర్ ఎస్ పాలనలో మిషన్ భగీరథ పేరుతొ 65 వేల కోట్లు పందికొక్కులా మింగేసారని మెదక్ జిల్లా ఇంచార్జి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆరోపించారు. బుధవారం జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణం మున్సిపాలిటీ 14,15 వార్డు లు  దొంతి లక్ష్మి ముత్యంగౌడ్,దొంతి నరేష్ గౌడ్ వార్డులలో  మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంత్ రావు, స్థానిక ఎమ్మెల్యే రోహిత్ రావుతొ కలిసి ముమ్మర ప్రచారం చేశారు. ఈ సందర్బంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ పదేండ్ల కాలంలో డబుల్ బెడ్ రూం ఇళ్ళు ఇస్తామని గత ప్రభుత్వం మోసం చేసిందన్నారు. తమ ప్రభుత్వం అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తున్నామని స్పష్టం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం  హామీ లన్నీ అమలు చేస్తామని తెలిపారు.



## కేంద్రం వివక్ష.. రాష్ట్రం వంచన

## మున్సిపల్ ఎన్నికల్లో వీటికి బుద్ది చెప్పాలి.!

బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలపై హరీష్ రావు ధ్వజం

తెలంగాణ నిధులను బిజెపి తొక్కిపెడుతోంది

రేవంత్ సర్కార్ జనం గొంతు కోస్తోంది..!

మాజీమంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు

2లో





## మండల కేంద్రంలో అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలిస్తున్న ఐదు టిప్పర్ లారీలు ఒక హిటాచి స్విచ్...

- రాత్రి వేళల్లో పట్టపగలు అనుమతులు లేని టిప్పర్లరులపై విక్రమ్ మట్టి రవాణా చేస్తున్న పోలీసుల మెరుపు దాడులు.

- మండలంలో ఎక్కడైనా అనుమతులు లేకుండా మట్టి తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు., - తూప్రాన్ సిఐ రంగాకృష్ణ



## మూడో వార్డులో బి ఆర్ ఎస్ అభ్యర్థి ముమ్మర ప్రచారం

ఫిబ్రవరి 4 ప్రజా జ్యోతి రామయంపేట్,,, మున్సిపల్ ఎన్నికల్లో రామాయంపేటలోని మూడో వార్డులో టిఆర్ఎస్ అభ్యర్థి శ్రీనివాస్ నాయక్ కార్యకర్తలతో నాయకులతో పెద్ద ఎత్తున టిఆర్ఎస్ కండువలు ధరించి కారు గుర్తుకే ఓ టు వేయాలని ఈ సందర్భంగా ఆయన మూడో వార్డులోని బీసీ కాలనీ రోడ్డు పక్కన ఉన్న నివాసాల్లో ప్రచారం నిర్వహించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలనలోనే తెలంగాణ అభివృద్ధి చెందిందని మళ్లీ బి ఆర్ యస్ పార్టీ అధికారంలోకి రావడం జరుగుతుందన్నారు బి ఆర్ఎస్ కు ఓటు వేస్తే పట్టణాన్ని మీ ప్రాంతాల్లోని సమస్యలు స్వతంత్రంగా పరిష్కరిస్తామని అన్నారు బి ఆర్ఎస్ గెలిపించాలని ఆయన కోరారు టిఆర్ఎస్ నాయకుడు అస్నోడిన్ మాజీ ఎంపీటీసీ బన్సలాల్ నాయక్ భాస్కర్ నాయక్ తత్తులు పాల్గొన్నారు

## పదో వార్డు బిజెపి అభ్యర్థి ముమ్మరంగా ప్రచారం
## కాంగ్రెస్ చేయి గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి



రామాయంపేట ప్రజా జ్యోతి ఫిబ్రవరి 4 రామయంపేట మున్సిపల్ ఎన్నికల్లో పదో వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఇన్సెట్టి శ్రీవాణి అశోక్ పదో పదో వార్డులో బుధవారం ముమ్మరంగా మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఆమె కాంగ్రెస్ అధి అధికారంలో ఉందని మున్సిపల్ ఎన్నికల్లో గెలిపిస్తే అన్ని సౌకర్యాలు పనులు జరుగుతాయని అన్నారు మహిళలకు ఫ్రీబస్ కొత్త రేషన్ కార్డులు రామాయంపేట పట్టణానికి 250 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటు చేయడం వల్ల పేట విద్యార్థులు ఉచిత కార్పొరేట్ విద్యను పొందుతారు అన్నారు చేయి గుర్తుకు ఓటేసి తనను గెలిపిస్తే ఎల్లవేళలా సేవ చేస్తానని ఆమె హామీ ఇచ్చారు ఎలిసెట్టి అశోక్ నాగరాజు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## మిషన్ భగీరథలో 65 కోట్లు పందికొక్కుల్లా మింగేసారు





**మెదక్ ప్రతినిధి (ప్రజాజ్యోతి) పిబ్రవరి 04:** మంచి భోజనం చేయాలని ఉద్దేశ్యంతొ ప్రభుత్వం సన్న బియ్యం ఇస్తోందన్నారు. అర్హులైన లబ్ధిదారులందరికి రేషన్ కార్డులు ఇచ్చాముపదేండ్ల బిఆర్ఎస్ ప్రజలను మభ్య పెట్టిందని దూయ్యాబ ట్టారు.అర్హులైన వారందరికి పెన్షన్లు ఇస్తామన్నారు.మెదక్ నియోజకవర్గానికి రూ 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఇచ్చామన్నారు. ఇక్కడ చదువుకొని డాక్టర్లు కావాలని సదుద్దేశ్యంతో మెడికల్ కాలేజీ మంజూరు చేశామన్నారు. మీరు మన అభ్యర్థులను గెలిపిస్తేనే తాము పైనా అధిష్టానంతొ కోట్లాడి నిధులు తెచ్చి అభివృద్ధి పనులు చేపడుతమన్నారు.

**హరీష్ నీ ఆటలు సాగనివ్వం**

మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు మాట్లాడు తూ గత ప్రభుత్వం పదేండ్ల కాలంలో మెదక్ కు రావాల్సిన నిధులు సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్ల కు తరలించి మెదక్ పట్టణ అభివృద్ధికి అడ్డు తగిలిన నీ ఆటలు ఇక సాగవని మైనం పల్లి హన్మంత్ రావు హరీష్ ను హెచ్చరించారు. గతం లో ఇళ్ళు ఇస్తామని ఇవ్వలేదు.మన ప్రజా ప్రభుత్వం రాగానే అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చాం,కొత్త రేషన్ కార్డులు కూడా ఇవ్వలేదు ప్రతి గ్రామంలో రేషన్ కార్డులు ఇచ్చాము ఇచ్చిన కార్డులకి సన్న బియ్యం ఇస్తున్నాము అందరిని సమానంగా చూసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ఎన్నికల్లో ఓడిపోతున్నామనే దొరనితో రైతు బంధు వేశారు.నియోజకవర్గంలో గత పాలకులు రూ 200 కోట్లు పని చేయాలె ప్రస్తుతం నియోజకవర్గానికి రూ 2000 కోట్ల పనులు చేశాము. అలాగే ఏడుపాయల కు గతంలో ఏ సీఎం రాలె. మన సీఎం రేవంత్ రెడ్డి వచ్చి రూ 35కోట్ల అభివృద్ధి పనులకు నిదులిచ్చారు. గత ప్రభుత్వం, మెదక్ చర్చికి ఒక్క రూపాయి ఇవ్వలె మన సీఎం రేవంత్ మన చర్చి రూ 29.30కోట్లు ఇచ్చారు. వరదలు వచ్చినప్పుడు ప్రభుత్వం వరదల్లో చిక్కుకున్న వారిని కాపాడాము, వరదలు వస్తే సీఎం మెదక్ వచ్చారు.ఇద్దరు ప్రాణాలు కోల్పోయిన వ్యక్తులకు పరిహారం అందించాం.ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటి గా అమలు చేస్తు న్నాము.ఏ ప్రభుత్వం ఇచ్చిన ప్రజల డబ్బులే, గత పాలకులు అక్రమాలకు పాల్పడి లక్షల కోట్లు సంపాదిం చుకున్నారు. నిధులన్నీ సిద్దిపేట కు, గజ్వేల్ కు, సిరిసిల్ల కు మాత్రమే ఇచ్చారు.

**మహిళలందరి ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నాము**

సీఎం రేవంత్ కు పని చేయాలనే కసి ఉంది కనుక మెదక్ లో కాంగ్రెస్ జెండా ఎగురవేసి సి ఎం కు కానుకగా ఇద్దామని కోరారు. జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, పట్టణ అధ్యక్షులు మందుల గంగాధర్, కార్పొరేటర్ జితేందర్, అరుణార్తి వెంకటరమణ, భాను, పరశురామ్ గౌడ్, బొజ్జ పవన్, ఉప్పల రాజేష్, చింతల నర్సిములు,రాగి అశోక్, మ్యాడం బాలకృష్ణ, తదితరులు ఉన్నారు.

## మండల కేంద్రంలో అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలిస్తున్న ఐదు టిప్పర్ లారీలు ఒక హిటాచి స్విచ్...

మనోహరాబాద్, ఫిబ్రవరి 04 ( ప్రజా జ్యోతి) మండల కేంద్రంలోని అర్ధరాత్రి పూట అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు మెరుపు దాడులు నిర్వహించి ఐదు టిప్పర్ లారీలను ఒక హిటాచి వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం, అర్ధరాత్రి మట్టి తరలిస్తున్నానా టిప్పర్ లారీలను తూప్రాన్ సీఐ రంగాకృష్ణ, మనోహరాబాద్ ఎస్సై సుభాష్ గౌడ్, పోలీస్ సిబ్బందితో మెరుపు దాడులు నిర్వహించి వాహనాలు సీజ్ చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. శ్రీ రంగా కృష్ణ మాట్లాడుతూ ఎవరైనా మండలంలో అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలిస్తే వాహనాల డ్రైవర్లపై యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాల్టా చట్టానికి గండి కొడుతూ ఎవరు వ్యవహరించొద్దని శ్రీ రంగా కృష్ణ తెలిపారు. మండలంలోని ఏ గ్రామంలోనైనా అనుమతులు లేకుండా మట్టి తరలిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించే లేదని చర్యలు చేపడతామని వారిని కోర్టు తీరుస్తామని రంగా కృష్ణ అన్నారు. రాత్రి వేళలో కాకుండా పట్టపగలైన అనుమతులు లేకుండా పట్టపగలైన ఎవరైనా అక్రమంగా మట్టి తరలిస్తే రెవెన్యూ అధికారులకు స్థానిక పోలీసులకు తెలిపాలని తూప్రాన్ సేహికంగా కృష్ణ తెలిపారు.

## కేంద్రం వివక్ష.. రాష్ట్రం వంచన మున్సిపల్ ఎన్నికల్లో వీటికి బుద్ధి చెప్పాలి.!

నర్సాపూర్, ఫిబ్రవరి 04 (ప్రజాజ్యోతి) తెలంగాణపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పక్షపాత వైఖరి ప్రదర్శిస్తుంటే, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేస్తోందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శించారు. బుధవారం నర్సాపూర్ పట్టణంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో జరిగిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన ప్రధానంగా బిజెపి, కాంగ్రెస్ పార్టీల తీరును ఎండగట్టారు.

**రాష్ట్రానికి రావాల్సిన పైసలు ఏవి?**

తెలంగాణ నుండి కేంద్రానికి లక్షల కోట్ల పన్నులు వెళ్తున్నా, రాష్ట్రానికి రావాల్సిన వాటాను ఇవ్వడం లో బిజెపి వివక్ష చూపుతోందని మండిపడ్డారు. పక్క రాష్ట్రాలకు ప్రత్యేక ప్యాకేజీలు ఇస్తూ తెలంగాణకు మాత్రం మొండిచేయి చూపిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలకు కేంద్రం నుండి రావాల్సిన ఆర్థిక నిధులను సకాలంలో విడుదల చేయకుండా పట్టణాల అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ధ్వజమెత్తారు.

**420 హామీల రేవంత్ సర్కార్**

420 హామీలతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి సర్కార్, రెండేళ్ల తమ్ముడు కాలంలో ప్రజల నమ్మకాన్ని పోగొట్టుకుందని ఎద్దేవా చేశారు. ఆరు గ్యారంటీలు అడ్రస్ లేకుండా పోయాయని, రైతులు, మహిళలు రోడ్డెక్కాల్సిన దుస్థితి తలిచిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నర్సాపూర్‌లో జరిగిన అభివృద్ధి పనులకు కూడా కాంగ్రెస్ సర్కార్ నిధులు ఆపేసిందని, పట్టణ ప్రగతిని అటకెక్కించారని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడుతూ, ప్రతి వార్డులో గులాబీ జెండా ఎగురవేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. నర్సాపూర్ గడ్డపై బిఆర్ఎస్ విజయం సాధించి, ప్రజల పక్షాన నిలబడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డితో పాటు మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక శోభతో ఘనంగా ఏడుపాయల వనదుర్గ అమ్మవారి మహా శివరాత్రి జాతర నిర్వహించాలి







## కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి అధికారులు ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ఏడుపాయల మెదక్ ప్రతినిధి (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 04: మహాశివరాత్రి జాతర ఆధ్యాత్మిక శోభతో ఘనంగా నిర్వహించేందుకు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని భక్తులకు అసౌకర్యం కలవకుండా విస్తృత ఏర్పాట్లు చేయాలన్నారు. ఏడుపాయల వనదుర్గ అమ్మవారి మహాశివరాత్రి సందర్భంగా జాతర ఏర్పాట్ల పై అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ ఆర్డీవో రమాదేవి, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి , డీఎస్పీ ప్రసన్న కుమార్ సంబంధిత జిల్లా అధికారులతో కలిసి ఏడుపాయల హరిత హోటల్ నందు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ రివ్యూ నిర్వహించారు. బుధవారం మెదక్ జిల్లా పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గ అమ్మవారి జాతర పరిసర ప్రాంతాలను వనదుర్గ అమ్మవారి పరిసర ప్రాంతాలను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో జాతర ఏర్పాట్లపై సమీక్షించారు. ఫిబ్రవరి 15 నుంచి 17 వరకు 3 రోజుల పాటు ఏడుపాయల జాతర వేడుకలను అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తు న్నట్లు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా జాతర నిర్వహించాల్సి ఉంటుందని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయా నికి సన్నద్ధమయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏడుపాయల అమ్మవారి క్షేత్రంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే జాతర ఆధ్యాత్మికంగా, దైవికంగా నిబంధనలు పాటిస్తూ, ఎక్కడ ఎలాంటి లోపాలు జరగకుండా నిర్వహించాలని అధికారులకు సూచించారు.

ఏడుపాయల ఆలయంలో జరిగే పూజలలో ఎలాంటి లోపాలు ఉండకుండా చూడాలని, శాస్త్రపరంగా అమ్మవారి పూజలు ఘనంగా జరగాలని, భక్తులకు త్వరగా దర్శనం లభించే విధంగా చర్యలు తీసుకోవాలని, జాతర నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

ఏడుపాయల మహాశివరాత్రి జాతర సందర్భంగా ఎక్కువ బస్సు సర్వీసులు నడపాలని, జాతరకు ఎక్కువ భక్తులు వచ్చే అవకాశం ఉందని, భక్తుల రద్దీ ఆధారంగా డిపో మేనేజర్లు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ అవసరమైన రోడ్లలో అదనపు సర్వీసులు నడపాలని సూచించారు.

జాతర సందర్భంగా వచ్చే భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు కలక్కుండా ఎక్కడికక్కడ త్రాగునీటి సదుపాయాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఆలయ పరిసరంలో అపరిశుభ్రత కాకుండా మూడు షిఫ్ట్ లో పారిశుధ్య సిబ్బంది విధులు నిర్వహించాలని పేర్కొన్నారు.

జాతర సందర్భంగా వైద్య క్యాంపులు ఏర్పాటు చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ముఖ్యమైన ప్రదేశాలలో అన్ని పందిళ్ళ వద్ద మంటలు ఆర్పే ఫైర్ యంత్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు.

జాతరను పర్యవేక్షించేందుకు అన్ని శాఖల అధికారుల నోడల్ ఆఫీసర్ల సమన్వయంతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, భక్తుల కోసం ఎక్కడికక్కడ హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని భక్తులు మెచ్చేలా ఏర్పాటు చేసినట్లు వివరించారు.

**మత్స్య శాఖ ఆధ్వర్యంలో 150మంది గజ ఈతగాళ్లు**

2 ఫైర్ డిపార్ట్మెంట్ ద్వారా అగ్నిమాపక వాహనాలు, ఒక ద్విచక్ర వాహనం అందుబాటులో ఉంచుతున్నారు.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా 5 ప్రదేశాలలో క్యాంప్ లు, నాలుగు 108 అంబులెన్సు లు, లక్ష వో ఆర్ ఎస్ ప్యాకెట్ లు, మందులు, అంత్యవసర మందులు, 28 మంది డాక్టర్లు, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ 4, 80 మంది ఆయుష్ డాక్టర్లు, ఏఎన్ఎంలు 100, ఇతర వైద్య సిబ్బంది మొత్తం 300 మంది పనిచేస్తారని తెలిపారు.

ఆర్టీసీ ద్వారా ప్రతి రోజు వివిధ రూట్లలో 140 బస్సులు మూడు రోజుల పాటు మొత్తం 420 బస్సులు నడుస్తాయని తెలిపారు. టేకుల గడ్డ బస్టాండ్ నుండి 10 ఉచిత మినీ బస్సులు తిరుగుతాయి తెలిపారు. ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో 9 సంచార బృందాలు, 2 చెక్ పోస్టులు, మిషన్ భగీరథ, ఆర్డబ్ల్యూఎస్ శాఖల సమన్వయంతో 144 నల్లాలు, 45 మంది మానిటరింగ్ చేస్తారని, 400 మంది కార్మికులు, 498 మరుగు దొడ్లు, వాటర్ ట్యాంకర్లు 40, ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

జిల్లా పంచాయతీ శాఖ ద్వారా 18 మంది సెక్టార్ అధికారులు, 180 మంది పంచాయతీ కార్యదర్శులు, 640 మంది మల్టీ పర్పస్ కార్మికులు, రెండు షిఫ్టులో పని చేయనున్నారు .13 తేదీ నుంచి 18 వ తేదీ వరకు పనులు చేయనున్నారు. డస్ట్ బిన్స్, బ్లీచింగ్ పౌడర్, పాగింగ్ చేయనున్నారు.

**పోలీసు బందోబస్తు.**

జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు 04 డీఎస్పీలు, 23 మంది సీఐలు, 80మంది ఎస్సైలు, 45మంది ఏఎస్సైలు, 96మంది హెడ్ కానిస్టేబుళ్ళు, 250 మంది కానిస్టేబుళ్లు, 84 మంది మహిళా కానిస్టేబుళ్లు, 234 మంది హోంగార్డులు, 14మంది మహిళా హోంగార్డులు మొత్తం 829 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవోలు మెదక్ రమాదేవి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, నాగ్సన్పల్లి సర్పంచ్ సుశీల, ఆలయ కార్య నిర్వహణ అధికారి, వీరేశం, తహసిల్దార్ సతీష్ కుమార్, కొల్చారం తహసిల్దార్ శ్రీనివాస చారి, వివిధ శాఖల జిల్లా అధికారులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్ రద్దు కొరకు ఐక్యమై పోరడుతాం



## 12న జరిగే సమ్మెను జయప్రదం చెయ్యాలి సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి జి సాయిలు

నారాయణఖేడ్ ఫిబ్రవరి 4(ప్రజా జ్యోతి) లేబర్ కోడ్స్ ను రద్దు కొరకు కార్మికులం ఐక్య మై పోరడుతాం అని 12న జరిగే సమ్మెను జయప్రదం చెయ్యాలని సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి జి సాయిలు డివి జాన్ కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమస్యలు నిర్వహించి అనంతరం సమ్మె కరపత్రం విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి జి సాయిలు మాట్లాడుతూ...... దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చి న కార్మిక వర్గాన్ని విచ్చినమ్ లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వీటికి వ్యతిరేకంగా కార్మిక వర్గాన్ని ఐక్యం చేయాలన్నారు. కార్మికుల ద్వారా ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చినటువంటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు ,ఉద్యోగులకు వ్యతిరేకంగా పనిచేయడం దుర్మార్గమని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని ముక్తకంఠంతో వ్యతిరేకించారు . అడిగే హక్కు, మాట్లాడే హక్కు, ఫిక్స టర్మ్ ఎంప్లాయ్ మెంట్ లాంటి అత్యంత ప్రమాద కరమైన కార్మిక హక్కులను కలరాసే దుర్మార్గమైన కోడ్స్ అని తెలిపారు. ఈ తరుణంలో 12వ తేదీ జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ర్యాలీలు, సభలు పెద్ద ఎత్తున నిర్వహించాలని తెలిపారు. ఈ లేబర్ కోడ్స్ కార్మికులకు వ్యతిరేకంగా యాజమాన్యానికి అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. ఈ పాలకులు కార్మికులకు వ్యతిరేకంగా యాజమాన్యం కు అనుకూలంగా వ్యవహరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో కార్మిక వర్గం ఏకమై ఉద్యమించవలసిన అవసరం ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు డివిజన్ కార్యదర్శి రమేష్, కార్మికులు బాలప్ప, రాజన్న, శివరాజ్, మణికయ్య, నర్సింలు, సంజీవులు, ఏల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడిలకు ప్రభుత్వం తీపి కబురు సొంత భవనాలు మంజురుకు కృషి

### ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి

నారాయణఖేడ్ పిబ్రవరి 4 (ప్రజా జ్యోతి) అంగన్వాడిల సమస్యలు పరిస్కారం కు కాంగ్రెస్ ప్రభుత్వం తీపి కబురు అందిస్తుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి తెలిపారు. అంగన్వాడీ భవనాలు లేని గ్రామాలలో సొంత భవనాలు మంజురుకు కృషి చేస్తుందన్నారు. బుధవారం కన్వెన్షన్ హాల్లో ఏఐటియుసి డైరీ ని ఆవిష్కరించినసందర్భంగా ఎమ్మెల్యే సంజీవ రెడ్డి తెలిపారు. అంగన్వాడి సమస్యల పైన ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. త్వరలో మీ సమస్య కూడా పరిష్కారమయ్యే విధంగా సీఎం మంత్రి సీతక్క దృష్టిలో కూడా ఉందని అన్నారు. మీ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సొంతభవనాలు లేని గ్రామాలలో కూడా నిర్మించేందుకు కృషి చేస్తానన్నారు. గ్రామాలలో పోషక ఆహార లోపాలు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు భోజ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి చిరంజీవి, ఏఐటీసీ జిల్లా నాయకులు ఆనంద్, అశోక్, అంగన్వాడి యూనియన్ నాయకురాలు వినకుమారి, భాగ్య, మంజుల,సుశీల, ప్రమీల సత్య,లక్ష్మి, శశికళ, జగదేవి, సునీత తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల కడుపు నింపింది కేసీఆర్

### పథకాలను నిర్వీర్యం చేస్తుంది సిఎం రేవంత్ రెడ్డి

## 14వ వార్డు ఇంటింటి ప్రచారం లో మాజీ చైర్మన్ మల్లికార్జున గౌడ్

మెదక్ టౌన్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 4 తెలంగాణ అధినేత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అహ్యాంలో పేదల సంక్షేమం కోసం వివిధ రకాల పథకాలను ప్రవేశపెట్టి రాష్టం లోనీ పెద ప్రజల కడుపులు నింపితే ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పథకాలను నిర్వీర్యం చేస్తూ పెద ప్రజల కడుపు కొడుతున్నారని మాజీ మున్సిపల్ చైర్మన్ అరెళ్ల మల్లిఖార్జున గౌడ్ ఆరోపించారు.మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 14వ వార్డు అభ్యర్థిగా పోటీ చేస్తున్న సతీమణి గాయత్రి మల్లికార్జున గౌడ్ బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు పరిధిలోని పలు కాలనీలను సందర్శించి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ. తనను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు, అభివృద్ధి మరియు ప్రజాసేవే తమ ప్రధాన లక్ష్యమని ఓటర్లకు వివరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# న్యాయ ప్రకారమే నష్టపరిహారం అందుకున్నాం మహిళ రైతు గేని బాయి

జహీరాబాద్ ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి న్యూస్) నియోజకవర్గ కేంద్రమైన ఝరాసంగం కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జాతీయ పెట్టుబడుల ఉత్పాదక మండలి (నిమ్జ) లో నేటికీ బాధిత రైతులకు సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ప్రాంతంలోని ఝరాసంగం, న్యాల్కల్ మండలాల పరిధిలో నిమ్స్ ఏర్పాటుకు 2012లో కేంద్రం మంజూరు చేసింది. కాలుష్యరహిత పరిశ్రమలు ఏర్పాటు చేసి ఇక్కడి యువతకు ఉద్యోగాలు కల్పించడం లక్ష్యం. అందులో భాగంగా కేంద్రం ఆదేశాల ప్రకారం..12635 ఎకరాల ప్రభుత్వ, అసైన్డ్, పట్టా భూములు సేకరించడానికి అధికారులు నిర్ణయించారు. ఇప్పటి వరకు 7500 ఎకరాల పైచిలుకు భూములను రైతుల నుంచి సేకరించి నష్టపరిహారం అందజేశారు. నిమ్స్ భూసేకరణలో చీలెపల్లి తండా పరిధి లోని సర్వే నెంబర్ 151లో 20.33 ఎకరాల భూమి ఉండగా ఇందులో 8.10 ఎకరాల భూమి 1997 వరకు పహాణిలో పూల్ సింగ్ పేరుపై ఉన్నది. ఆ తర్వాత అధికారులు రికార్డులలో ప్రభుత్వ భూమిగా నమోదు చేసుకుంటూ వచ్చారు. 2012 నుంచి 20.33 గుంటల భూమి ఆన్లైన్లో ప్రభుత్వ భూమిగా నమోదైంది. కానీ పూల్ సింగ్ కబ్జాలో ఉంటూ పంటలు పండిస్తున్నాడు. దీనిపై వీరు 2015 లో పట్టాపాస్ బుక్ కావాలని కోర్టును ఆశ్రయించారు.కోర్టులో కేసు పెండింగ్లో ఉన్నది. భూసేకరణ నోటిఫికేషన్లో ఈ సర్వే నెంబర్ ప్రభుత్వ భూమి ఉందని దానికి మేము స్థానిక సివిల్ కోర్ట్, మరియు జిల్లా కోర్ట్ లలో కాకుండా సర్వోన్నత ఉన్నత న్యాయస్థానం హై కోర్ట్ లో సెకండ్ అప్పీల్



నంబర్. 119/2012 (హై కోర్ట్ అఫ్ తెలంగాణ )లో కేసు ను రాజీ చేసుకున్నట్లు 7వ తారీఖు జూన్ 2024 లో కేసును రాజీ కుదుర్చుకుని నిమ్జ ప్రత్యేక అధికారులకు సమర్పించిన తదుపరి వారు విచారణ అనంతరం మాకు పరిహారం అందచేశారని తెలిపారు. కొన్ని సంవత్సరాలు గా కోర్టుల చుట్టూ తిరిగి కేసుల నుండి రాజీ కుదుర్చుకుని నిమ్జ అధికారులు ఇట్టి సర్వే నంబర్ భూములపై విచారణ చేసి పరిహారం అందించారు. కాని గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు మా కుటుంబ సభ్యులపై ఆరోపణలు చేస్తున్నారు. ఆరోపణలపై మా కుటుంబ సభ్యులం ముక్త కంఠంతో తీవ్రంగా ఖండి స్తున్నాము. ఈ సమావేశంలో జాదవ్ ధార్మిబాయి, సుమిత్ర బాయి, మొతి బాయి, రేఖా బాయి, సావిత్రి భాయ్ పాల్గొన్నారు.

# సాక్షి కృషి అభినందనీయం

## 207 మంది విద్యార్థులకు పదో తరగతి స్టడీ మెటీరియల్ అందజేత-




రేగోడు ప్రజా జ్యోతి ( ఫిబ్రవరి 4):మెదక్ జిల్లాలోనే అది మారుమూల గ్రామం.. అక్కడ ప్రభుత్వం ఉచిత విద్య పేరిట విద్యార్థులకు ఎన్నో సౌకర్యాలను కల్పిస్తోంది. వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా 'సాక్షి, తనవంతు సాయంగా మరో ముందడుగు వేసింది. సామాజిక బాధ్యతలో భాగంగా.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులందరికీ పదో తరగతి స్టడీ మెటీరియల్ అందజేయాలని సంకల్పించింది. సాక్షి కృషి అభినందనీయమని స్థానిక ఎంఈఓ గుర్నాథ్ హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన రేగోడ్ లో ని మోడల్ స్కూల్ లో 100 మంది విద్యార్థులకు బుధవారం పదో తరగతి స్టడీ మెటీరియల్ ను అందజేశారు. కస్తూర్బా గాంధీ విద్యాలయంలో 34, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 28, జగిర్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 11, గజ్వాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 7, టి లింగంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 25 మంది విద్యార్థులకు రూ.60 వేలు విలువగల పదో తరగతి స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. త్వరలో పరీక్షలు జరగనున్న పదవ తరగతి విద్యార్థులకు సాక్షి యాజమాన్యం స్టడీ మెటీరియల్ అందజేసి అండగా నిలవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

**పోటీ పరీక్షలకు ఉపయోగం.**

సాక్షి అందజేసిన స్టడీ మెటీరియల్ నాణ్యమైన విద్యతోపాటు పోటీ పరీక్షలకు ఉపయోగపడేలా ఉందన్నారు. స్టడీ మెటీరియల్.. సాక్షి దినపత్రికలో ప్రతిరోజు వచ్చే ఎడ్యుకేషన్ పేపర్ ను చదివితే విద్యార్థుల భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని సూచించారు. కార్యక్రమంలో సాక్షి సంగారెడ్డి సర్క్యులేషన్ ఆఫీసర్ తిరుపతి, కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ స్వయంప్రభ, ఉన్నత పాఠశాల హెచ్ఎం సుశీల, సీఆర్పీ సంతోష్ కుమార్, చంద్రశేఖర్, హరికృష్ణ, సాక్షి ఏజెంట్ అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.